నమస్తే తెలంగాణ
నిజామాబాద్, శనివారం 12 ఏప్రిల్ 2025
SATURDAY, APRIL 12, 2025

## హనుమాన్ జయంతి రూట్ మ్యాప్ పరిశీలన



రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాజేశ్‌చంద్ర

కామారెడ్డి, ఏప్రిల్ 11 : కామారెడ్డి పట్టణంలో నేడు నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర రూట్ మ్యాప్‌ను ఎస్పీ రాజేశ్‌చంద్ర, ఏఎస్పీ చైతన్య, పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి విశ్వ హిందూ పరిషత్ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కోడూరి హనుమాన్ టెంపుల్ నుంచి బడా మసీద్, రైల్వేబ్రిడ్జి, నిజాంసాగర్ చౌరస్తా, స్టేషన్ రోడ్, ధర్మశాల, సుభాష్ రోడ్, వీక్లీ మార్కెట్, పాంచ్ చౌరస్తా రూట్‌ను నడుచుకుంటూ పరిశీలించారు. వీరి వెంట ఎలక్ట్రిసిటీ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల కొమ్మలు, వైర్లు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహించి విజయయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. యాత్రకు తమ సహకారం పూర్తిగా ఉంటుందని తెలిపారు. ఈ రూట్ మ్యాప్ పరిశీలించిన వారిలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిత్యానందనం, గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి బొల్లి రాజు, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ వివేకానంద అశోక్, వడ్ల వెంకటస్వామి, కార్యదర్శి వంగ ప్రసాద్, శ్రీకాంత్ రావు, పాపారావు, విశ్వం గుప్తా, మంచాల రాజు, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తయారీదారులను శిక్షించాలి

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 11 : గ్రామాల్లో కల్తీ కల్లు తయారీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ విజయ భాస్కర్ రావు అన్నారు. బీర్కూర్ మండలం దామరంచ, నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామాల్లో కల్తీ కల్లు తాగిన వారి కుటుంబ సభ్యులను ఆయన శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ కార్యదర్శి కటికెం రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

## పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

భిక్కనూరు, ఏప్రిల్ 11 : మండలంలోని సౌత్ క్యాంపస్‌కు చెందిన జియో ఇన్ఫర్మేటిక్స్ విద్యార్థులు హైదరాబాద్‌లోని భారత జాతీయ మహా ముద్ర సమాచార సేవా కేంద్రాన్ని (ఇన్ క్వాయిస్) శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉప గ్రహాల ద్వారా గ్రహించిన ఛాయా చిత్ర సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు, సముద్రంలో నిరంతర మార్పులు ఎలా జరుగుతున్నాయో వివరించారు. కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకార్ గౌడ్, అధ్యాపకులు సబిత, కవితా, ప్రతిజ్ఞ, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



హైదరాబాద్ లోని భారత జాతీయ మహా ముద్ర సమాచార కేంద్రాన్ని సందర్శించిన సౌత్ క్యాంపస్ విద్యార్థులు

# మహిళల చదువు కోసం కృషిచేసిన జ్యోతిబా పూలే

- జయంతి కార్యక్రమాల్లో కొనియాడిన వక్తలు
- పూలే విగ్రహాలు, చిత్ర పటాల వద్ద నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల చదువు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మాజ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ విక్టర్ పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలను చైతన్య పరిచి స్త్రీ విద్య కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారిణి వీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం జూనియర్ కళాశాల, సబ్ కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నోడల్ అధికారి షేక్ సలాం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేశ్, శివ సూరి, సంజయ్ యాదవ్, గోపి, రమేశ్ యాదవ్, చాకలి మహేశ్, సాయిలు, గౌస్, మౌలా, జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్దుల్ రజాక్, పరమేశ్, రజని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



కామారెడ్డిలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

బీబీపేట, దోమకొండ మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో అధికారులు, నాయకులు కలిసి మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. బీర్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, జిల్లా కార్యదర్శి రవి, ఉపాధ్యాయులు మల్లికార్జున్, మక్కయ్య, ఖలీల్, అజిద్ పవార్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మౌలాన్‌ఖేడ్ ప్రాథమిక పాఠశాలల్లో పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు. పిట్లంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటం వద్ద జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్, జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకుల లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ శపథంరెడ్డి, నాయకులు శివ, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని విఠల్‌వాడి పాఠశాల ఉపాధ్యాయులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయిలో నిర్వహించిన కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు గురజాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. బిచ్కుంద మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, మండల అధ్యక్షుడు గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్ సాయిని అశోక్, గుండేకల్లూర్ రాజు పటేల్, సీమ గంగారాం, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డిలో జ్యోతిబా పూలే జయంతిని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో దేవేందర్‌రావు, రమేశ్, పోదర్ల రవి, సాడెం నర్సింహులు, దేవరాజు, సత్యం, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పిట్లంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## బీఆర్ఎస్ సభను సక్సెస్ చేయాలి



మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట్, ఏప్రిల్11 : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బీబీపేటలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు బీబీపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలామణి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దేవునిపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌రావు, బాపురెడ్డి, రాజిరెడ్డి, సిద్దరాములు, బీఆర్ఎస్ కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారిణులు, గర్భిణులు, బాలింతలు

బాన్సువాడ, ఏప్రిల్ 11 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని బాన్సువాడ ఐసీడీఎస్ సీడీపీవో సౌభాగ్య అన్నారు. బాన్సువాడలోని సంగమేశ్వర కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. సెక్టార్ సూపర్‌వైజర్ సుమలత, అంగన్‌వాడీ టీచర్లు మహాదేవి, విజయ, ఇంద్రాణి, బాలమణి, అరుణ, స్వరూపా, సావిత్రి పాల్గొన్నారు.

## 50 పడకల దవాఖానగా దోమకొండ ప్రభుత్వ వైద్యశాల

బీబీపేట్(దోమకొండ), ఏప్రిల్ 11 : దోమకొండలోని ప్రభుత్వ దవాఖానను 50 పడకల దవాఖానగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను 50 పడకల దవాఖానగా మారుస్తూ 22 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు.

## పాలిటెక్నిక్ శిక్షణ ప్రారంభం

కామారెడ్డి, ఏప్రిల్ 11 : ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణను ప్రారంభిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్ శుక్రవారం తెలిపారు. పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9133176213, 7075502187 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. సమావేశంలో అల్తాఫ్, రాకేశ్, సందీప్, సంజ య్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు ప్రమోషన్

మాచారెడ్డి, ఏప్రిల్ 11 : మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మదన్ అనే కానిస్టేబుల్‌కు హెడ్‌కానిస్టేబుల్‌గా ప్రమోషన్ లభించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా మదన్‌ను ఎస్సై సత్కరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేశ్‌చంద్ర

కామారెడ్డి, ఏప్రిల్ 11 : జాతీయ రహదారులపై కొంత కాలంగా దారి దోపిడీలకు పాల్పడిన అంతర్రారాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేశ్‌చంద్ర తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొన్ని నెలలుగా జిల్లా కేంద్రంలోని 44 నంబర్ జాతీయ రహదారిపై జరుగుతున్న దారి దోపిడీల విషయమై దేవునిపల్లి, సదాశివనగర్ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ నేరాల్లో నిందితులు రోడ్డుపైన ఆగి ఉన్న వాహనాలపై పదునైన మారణాయుధాలతో దాడి చేసేవారన్నారు. వాహనదారులను బెదిరించి వారి నుంచి డబ్బులు, విలువలైన వస్తువులు, మొబైల్ ఫోన్లు దోచుకొని పారిపోతున్నారని అన్నారు. ఈ కేసులను ఛేదించడానికి ఏఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో నాలుగు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కులి కిషన్, జాకీ గుజ్జు బోస్లే, పవర్ హరీశ్, అనురాఘ రత్నప్ప బోస్లే, అంచన, హౌరా పవర్, చుడీదుడి అంతరాష్ట్ర ముఠా సభ్యులను పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరిని కోర్టులో హాజర్చినట్లు తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. వీరు నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, డిచ్‌పల్లి పోలీసు స్టేషన్ల పరిధిలో నేరాలు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, నాలుగు కత్తులు, రెండు కర్రలు, రెండు రాళ్లు, బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ కేసులను ఛేదించిన ఏఎస్పీ, కామారెడ్డి సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ఎస్సై ఉస్మాన్, సీసీఎస్ సిబ్బంది, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, దేవునిపల్లి ఎస్సై రాజు, సదాశివనగర్ ఎస్సై రంజిత్, ఐటీ కోర్ శ్రీనివాస్, పీఎస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



వాల్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జాజాల సురేందర్

రామారెడ్డి (గాంధారి), ఏప్రిల్ 11: గాంధారి మండలం గండివేట్ తండాకు చెందిన మాజీ ఎంపీపీ వాల్యా నాయక్ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వాల్యానాయక్ దశదిన కర్మలో పాల్గొని, ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలి



మొక్కలు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

బిచ్కుంద(జుక్కల్), ఏప్రిల్ 11: గ్రామాల్లోని నర్సరీలు, పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు. జుక్కల్‌తోపాటు మైబాపూర్ గ్రామంలోని నర్సరీలను ఆయన శుక్రవారం పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలకు ప్రతిరోజూ నీళ్లు పట్టాలన్నారు. మొక్కల మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## చేపల విక్రయానికి స్థలం కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న మత్స్య సహకార సంఘం బాధ్యులు

లింగంపేట, ఏప్రిల్11: లింగంపేటలో చేపల విక్రయానికి స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ తహసీల్దార్ సురేశ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో చేపల విక్రయానికి సరైన మార్కెట్ స్థలం లేకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడాల్సి వస్తున్నదన్నారు. తమకు చేపల విక్రయానికి స్థలం చూపి సమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు చింతల సాయిలు, పందిరి రవి, పందిరి అశోక్, గాదం బాలయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో డయాగ్నోస్టిక్ సెంటర్

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 11: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో క్షయ వ్యాధి డయాగ్నస్టిక్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించినట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయవ్యాధి నిర్ధారణ పరీక్ష చేసే యంత్రాన్ని ఎస్టీవో సరఫరా చేసిందని చెప్పారు. ఇకనుంచి ఎల్లారెడ్డిలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీపీపీఎం శోభ, డీపీఎం సుధాకర్, ఎస్టీఎస్ విజయ్, ల్యాబ్ టెక్నీషియన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి
- డీపీఎం రమేశ్‌బాబు



లింగంపేట మండలం మోతెలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం రమేశ్‌బాబు



రాజంపేట మండలం శివాయిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

లింగంపేట/ ఎల్లారెడ్డి రూరల్/ నిజాంసాగర్/ పెద్దకొడప్‌గల్/ బీబీపేట/ రాజంపేట, ఏప్రిల్ 11: లింగంపేట మండలంలోని మోతె, కంచుమహల్, ముంబాజీపేట గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం రమేశ్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నిర్వహణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సులోచన, ఏపీఎం చామంతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏలేటి రాంరెడ్డితో పాటు ఆయా గ్రామాల సీసీలు, రైతులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని సోమార్‌పేట్‌లోఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ మారెడ్డి రజితారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో సోమార్‌పేట్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఏఈవో ముఖీద్, రైతులు పాల్గొన్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సవాయిసింగ్‌తో కలిసి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు విజయ, సుగుణ, ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, సీసీ విఠల్, నాయకులు పాల్గొన్నారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉన్న పోచారం గ్రామంలో మహిళా సమఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొనుగోలు కేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి, మష్టురెడ్డి, ఐకేపీ సీసీ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దోమకొండ సొసైటీ పరిధిలోని మాందాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, సీఈవో బాల్‌రెడ్డి ప్రారంభించారు. తహసీల్దార్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, మాందాపూర్ సెంటర్ ఇన్‌చార్జి మహలింగం, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. రాజంపేట మండలంలోని శివాయిపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మండల ప్రత్యేకాధికారిణి అపర్ణ తెలిపారు. తహసీల్దార్ సతీశ్ రెడ్డి, ఎంపీడీవో రఘురాం, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్ రమేశ్, స్వామి, మాజీ సర్పంచులు విఠల్‌రెడ్డి, యాదగిరి, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, రామవ్వ, సొసైటీ డైరెక్టర్లు గురువారెడ్డి, రామ్‌సింగ్, రైతులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగంలోకి విద్యుత్ లైన్



వివరాలు పరిశీలిస్తున్న అధికారులు

లింగంపేట, ఏప్రిల్ 11: లింగంపేట మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, ఎల్లారెడ్డి మండలంలోని బొల్లారం గ్రామాల మధ్య ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్‌ను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం లింగంపేట మండలంలోని ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా కోసం రెండు గ్రామాల మధ్య ఉన్న విద్యుత్ లైన్ వినియోగించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో 132కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి రెండు గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న లైన్ వృథాగా ఉన్నదన్నారు. అత్యవసర సమయాల్లో విద్యుత్ సరఫరా కోసం ఆ లైన్ మధ్యలో 14 ఇంటర్ పోల్స్ వేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగంలోకి వచ్చిన విద్యుత్ లైన్‌తో బొల్లారం, భిక్నూర్, శెట్పల్లిసంగారెడ్డి, పర్మళ్ల, కన్నాపూర్ గ్రామాల్లోని సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా చేయవచ్చని వెల్లడించారు. ఎస్ఈ వెంట డీఈఈ విజయసారథి, ఏడీఈ మల్లేశం, శెట్పల్లిసంగారెడ్డి సెక్షన్ ఏఈ హరీశ్, లైన్‌ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## హైవేపై ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవు



హైవేపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మహేందర్

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 11: 161వ నంబర్ జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవని ఎస్సై మహేందర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి-161 సర్వీస్ రోడ్డుపై ప్రమాదం జరిగిన స్థలాన్ని ఎస్సై శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం ఆరబెట్టి కుప్పచేసి వాటిపై నల్లటి కవర్లు కప్పడంతో వాహనదారులకు రాత్రి సమయంలో ఏర్పడక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హైవేపై ధాన్యం ఆరబోసినా, కుప్పలు చేసినా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో హైవేపై ఎక్కడైనా ధాన్యం కుప్పలు ఉంటే తొలగించాలని ఆయన రైతులకు సూచించారు.

## ఫాంపాండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీవో మల్లారి

లింగంపేట, ఏప్రిల్11: మండలంలోని బోరు బావుల వద్ద ఫాంపాండ్లు నిర్మించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని మండల పంచాయతీ అధికారి మల్లారీ అన్నారు. లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫాంపాండ్ల నిర్మాణాలతో కలిగే లాభాలు రైతులకు వివరించాలన్నారు. ఫాంపాండ్లను ఉపాధి కూలీలతో తవ్వించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ వంద మంది కూలీలకు తగ్గకుండా పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఎంపిక సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. 14వ తేదీలోపు రాజీవ్ యువశక్తికి దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. స మావేశంలో ఏపీవో నరేందర్, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న పిట్లం మండల ప్రత్యేకాధికారి వామన్‌రావు

పెద్దకొడప్‌గల్ (పిట్లం), ఏప్రిల్ 11: పిట్లం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి వామన్‌రావు శుక్రవారం ప్రాంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఎంపీడీవో కమలాకర్, పంచాయతీ కార్యదర్శి బల్‌రాం, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లింగంపేట, ఏప్రిల్11: మండలంలోని లింగంపల్లి, ముంబాజీపేట గ్రామాల్లో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, నాయకులు అనాస్‌రావు, రవి, ప్రకాశ్, దేవీసింగ్, మహేందర్, కృష్ణ, శేఖర్, కొత్త పోచయ్య, సాయిలు, భానుచందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు



సర్వే చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 11: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని షీటీం సభ్యులు శ్రీనివాస్, సుప్రజ సూచించారు. మండలంలోని హాజీపూర్ తండాలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహిస్తున్న శిబిరానికి వారు హాజరై మాట్లాడారు. సమాజంలో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, వాటికి కారణాలను తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పల్లెప్రగతి మొక్కలకు నీళ్ల పట్టారు. వలంటీర్లు తండాలో ఇంటింటికీ తిరుగుతూ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలపై సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాశ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, వలంటీర్లు పాల్గొన్నారు.